## జేఎన్టీయూహెచ్ లో రిఫ్రెషర్ కోర్సు



నవతెలంగాణ-కేపీహెచ్ బీ

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో యూజీసీ–మాళవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో "డ్రగ్ డిస్కవరీ అండ్ ఫార్ములేషన్ డెవలప్మెంట్ – అనలిటికల్ డేటా ఇంటర్ప్రిటేషన్" అంశంపై రెండు వారాల ఆన్‌లైన్ రిఫ్రెషర్ కోర్సు సోమవారం ప్రారంభమైంది. ఈ కోర్సు జూలై 13 నుంచి 27 వరకు నిర్వహించనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి జేఎన్‌టీయూహెచ్ రెక్టార్ డా. ఎ. దామోదరం హాజరై, ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో అంతర్విభాగ పరిశోధన, ఆధునిక విశ్లేషణాత్మక పద్ధతులు, డేటా ఆధారిత విధానాల ప్రాముఖ్యతను వివరించారు. ఔషధాల నాణ్యత, భద్రత, సమర్థతను నిర్ధారించడంలో విశ్లేషణాత్మక డేటా కచ్చితమైన విశ్లేషణ కీలకమని పేర్కొన్నారు. యూజీసీ– ఎంఎంటీటీసి డైరెక్టర్ డా. ఎం. సుషమా కోర్సు లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించగా, జేఎన్టీయూహెచ్ యూసీపీఎస్ ప్రిన్సిపాల్, కోర్సు కోఆర్డినేటర్ డా. ఎం. సునీతా రెడ్డి పాఠ్యాంశాలను వివరించారు. ఇందులో ఔషధ ఆవిష్కరణ, ఔషధ అభివృద్ధి, బయోఇన్ఫర్మాటిక్స్, కెమిన్ఫర్మాటిక్స్, గ్రీన్ కెమిస్ట్రీ, కంప్యూటర్ ఆధారిత ఔషధ రూపకల్పన, నూతన ఔషధ పంపిణీ వ్యవస్థలు వంటి ఆధునిక అంశాలు ఉన్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 122 మంది అధ్యాపకులు, పరిశోధకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూహెచ్ వైస్-ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ఎ. జయలక్ష్మి పాల్గొనే అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జేఎన్‌టీయూహెచ్‌లో ఆన్‌లైన్ రిఫ్రెషర్ కోర్సులు ప్రారంభం

బాలానగర్ (హైదరాబాద్): ఔషధాల నాణ్యత, భద్రత, సమర్థతను నిర్ధారించడానికి విశ్లేషణాత్మక డేటాను కచ్చితంగా విశ్లేషించడం చాలా కీలకమైన అంశమని జేఎన్‌టీయూహెచ్ రెక్టార్ ఎ. దామోదరం అన్నారు. సోమవారం యూజీసీ భవనాలు 'డ్రగ్ డిస్కవరీ అండ్ ఫార్ములేషన్ అండ్ డెవలప్‌మెంట్ అనలిటికల్ డేటా ఇంటర్‌ప్రిటేషన్' అనే అంశంపై రెండు వారాల ఆన్‌లైన్ రిఫ్రెషర్ కోర్సులు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో యూజీసీ డైరెక్టర్ డాక్టర్ సుష్మ, కోర్సు కో–ఆర్డినేటర్ డా. ఏ.సునీతారెడ్డి పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో ఐఐబీఎంఎ కోర్సుల్లో ప్రవేశాలు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టీయూ) హైదరాబాద్ జర్మనీలోని రాయిట్లింగెన్ యూనివర్సిటీ నాలెడ్జ్ ఫౌండేషన్ సంయుక్తంగా 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్స్ అండ్ మాస్టర్స్ కోర్సులలో ప్రవేశాల కోసం దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం సీట్ల సంఖ్య:** 60.
- **కోర్సులు:** బీటెక్(సీఎస్ఈ)–జేఎన్‌టీయూ, హైదరాబాద్.
  ఎంఎస్సీ(ప్రొఫెషనల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్)–రీయుట్లిన్‌జెన్ యూనివర్సిటీ నాలెడ్జ్ ఫౌండేషన్, జర్మనీ.
  మొదటి మూడేళ్లు జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో చదవి, తర్వాత రెండేళ్లు జర్మనీలోని రీయుట్లిన్‌జెన్ యూనివర్సిటీ నాలెడ్జ్ ఫౌండేషన్‌లో చదువుతారు.
- **కోర్సు వ్యవధి:** ఐదేళ్లు.
- **అర్హత:** ఇంటర్మీడియట్(ఎంపీసీ) లేదా సమాన అర్హతతో కనీసం 60 శాతం మార్కులు(ఫస్ట్ క్లాస్) ఉండాలి.
- **ఎంపిక విధానం:** 30 శాతం సీట్లు జేఈఈ మెయిన్ 2026 స్కోరు ఆధారంగా, 70 శాతం సీట్లు టీజీ ఈఏపీసెట్–2026 ర్యాంక్ ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **కౌన్సిలింగ్ తేది:** 15.07.2026.
- **కౌన్సిలింగ్ వేదిక:** జేఎన్‌టీయూహెచ్, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్, కూకట్‌పల్లి, హైదరాబాద్.
- **వెబ్‌సైట్:** https://doa.jntuh.ac.in

## జేఎన్‌టీయూ

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ), హైదరాబాద్.. యూనివర్సిటీ ఆఫ్ కస్సెల్, జర్మనీ సంయుక్తంగా.. రెండేళ్ల వ్యవధికి డబుల్ డిగ్రీ మాస్టర్ ఆఫ్ సైన్స్ ప్రోగ్రామ్ (డీడీఎంఎస్‌పీ) కోర్సులకు ప్రకటన విడుదల చేసింది. వీటిలో చేరినవారు ఒక సెమిస్టర్ జేఎన్‌టీయూలో, మూడు సెమిస్టర్లు జర్మనీలో చదువుతారు.

**కోర్సు:** ఎమ్మెస్సీ రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ ఎనర్జీ ఎఫిషియన్సీ - మేనేజ్‌మెంట్, ఇంజినీరింగ్ అండ్ అప్లికేషన్స్ (ఆర్ఈఎంఈఎస్‌ఏ), **సీట్లు:** 25 **వ్యవధి:** రెండేళ్లు. **అర్హత:** ప్రథమ శ్రేణి మార్కులతో బీఈ/ బీటెక్ (మెకానికల్, ఈఈఈ, కెమికల్, ప్రొడక్షన్, మెటలర్జీ, ఆటోమొబైల్ ఇంజినీరింగ్) **ఎంపిక:** టీజీపీజీఈసెట్- 2026 ర్యాంకు/ గేట్ స్కోరు- 2026తో.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 20.07.2026.

**వెబ్‌సైట్:** https://www.jntuh.ac.in/